# విషయసూచిక


| నెం. విషయం | పేజి |
|---|---|
| **1. చంద్రఖండన మహిమ** | **5** |
| ✦ కుమార్తెలకు తల్లుల చాకిరి | 8 |
| ✦ అంతర్యుద్ధాలు, అసత్యప్రవక్తలు | 9 |
| ✦ అలంకారప్రాయమైన మసీదులు | 10 |
| ✦ వందేళ్ళకు ఓ సంస్కర్త | 11 |
| ✦ హదీసువ్యతిరేకులు | 12 |
| ✦ ప్రాపంచిక వ్యామోహం | 13 |
| ✦ ధనమున్న ధార్మిక పేదలు | 15 |
| ✦ ధనార్జనే ధ్యేయం | 16 |
| ✦ దృఢవిశ్వాసులు | 17 |
| ✦ యూదుల అడుగుజాడల్లో ముస్లిం, ధనాధిక్యత | 18 |
| ✦ కాబా విధ్వంసం | 19 |
| ✦ ఇస్లాం చిక్కిపోతుంది, అధిక స్త్రీజనాభా | 20 |
| ✦ బంగారుకొండ బయల్పడుతుంది | 21 |
| **2. మహ్‌దీ (అలైహి)** | **22** |
| ✦ ఎడతెరిపిలేని యుద్ధాలు | 23 |
| ✦ కాన్‌స్టాంటినోపిల్‌పై ముస్లింల విజయం | 25 |
| **3. ఒంటికన్ను దజ్జాల్** | **26** |
| ✦ మహిమలతో మారణహోమం | 28 |
| ✦ వీర విశ్వాసి | 29 |
| **4. ఈసా (అలైహి) పునరాగమనం** | **31** |
| ✦ యూదులహీరో దజ్జాల్ సంహారం | 32 |





| | |
|---|---|
| **5. యాజూజ్-మాజూజ్‌ల దాడులు** | **33** |
| ✦ శత్రుసంహారం-శుభాలపర్వం | 34 |
| ✦ ఏసు ముందు క్రైస్తవుల ఇస్లాంస్వీకరణ | 35 |
| **6. పతనపుటంచుల్లో ప్రపంచం** | **36** |
| ✦ నలభైరోజుల పొగ, పడమర్నుంచి సూర్యుడు | 37 |
| ✦ క్షమాద్వారం మూయబడుతుంది | 38 |
| ✦ మాట్లాడే జంతువు | 39 |
| **7. ప్రపంచం అంత్యదశ** | **41** |
| ✦ ప్రకృతివైపరీత్యాలు, అగ్నిమంట-సుడిగాలి | 41 |
| ✦ బహిరంగవ్యభిచారం, అరేబియాలో విగ్రహారాధన | 42 |
| ✦ మానవరూపంలో షైతాన్ | 42 |
| **8. ముంచుకొస్తున్న ప్రళయం** | **43** |
| ✦ శుక్రవారమే గడువు | 44 |
| ✦ మొదటి ప్రళయ శంఖారావం | 45 |
| ✦ రెండవ ప్రళయ శంఖారావం | 46 |
| **9. వినాశం దిశగా విశ్వం,** పెరుగుట విరుగుట కొరకే | **48** |
| ✦ మానవ పుట్టుక | 49 |
| ✦ ఆదిమానవుడు ఎలా ఉండేవాడు? | 50 |
| ✦ విషవాయువులు, విద్వేషాలు | 51 |
| ✦ యుగాంతం కాదు, విశ్వవినాశం | 52 |
| **10. పునరుత్థానం** | **53** |
| ✦ పునర్జన్మ కాదు, పునర్జీవనం | 54 |
| ✦ నగ్నశరీరాలతో లేస్తారు | 57 |
| **11. వ్యక్తిగత ప్రళయం** | **59** |

ఖుర్‌ఆన్ దివ్యావిష్కృతి ద్వారా దైవప్రవక్త (స) నోట వెలువడిన దైవవాణి. హదీసులు దేవుని సమ్మతితో దైవప్రవక్త (స) పలుకులు, ఆచరణ ద్వారా వెలువడిన ఆజ్ఞలు, హితోక్తులు. ఖుర్‌ఆన్ దైవప్రవక్త (స) నుండి వెలువడి ఏవిధంగా నేడు మనదాకా చేరిందో హదీసులు కూడా అదేవిధంగా మన దాకా చేరాయి. మహనీయముహమ్మద్ (స)ని దైవప్రవక్తగా విశ్వసించినవారు ఆయన చెప్పిన ఒక విషయాన్ని (ఖుర్‌ఆన్‌ని) విశ్వసించి, మరొక విషయాన్ని (హదీసుల్ని) తిరస్కరించడం ఏమాత్రం విజ్ఞత అన్పించుకోదు.

## ప్రాపంచిక వ్యామోహం:

ముస్లింలకు ప్రాపంచిక వ్యామోహం తెచ్చిపెట్టిన అనేక అనర్థాలలో ఒకటి వారు ఖుర్‌ఆన్ భావం పట్ల శ్రద్ధవహించక పోవడం కూడా ఉంది. దాన్ని గురించి దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు:

“పఠించండి (ఖుర్‌ఆన్). మీరంతా సరిగానే పఠిస్తున్నారు. అయితే (నా తర్వాత) త్వరలో ఖుర్‌ఆన్‌ని బాణం మాదిరిగా సరిచేసేవారు ఉద్భవిస్తారు. (అంటే పఠనంలో అక్షరాల పట్ల, ఉచ్చారణ పట్ల ఎంతో శ్రద్ధవహిస్తారు. కాని) ఖుర్‌ఆన్ పఠనం ద్వారా ప్రాపంచిక ప్రయోజనాలు పొందడమే వారి లక్ష్యమవుతుంది. దాని ద్వారా తమ పరలోక జీవితాన్ని సరిదిద్దుకోవడం వారి లక్ష్యంకాదు.” (మిష్కాత్)

దైవప్రవక్త (స) వేరొక హదీసులో ఇలా అన్నారు: “వారు ఖుర్‌ఆన్ బాగానే పఠిస్తారు కాని, అది వారి కంఠం నుంచి క్రిందికి దిగదు.”

పై రెండు హదీసుల్ని పరిశీలిస్తే మనకు రెండు విషయాలు అర్థమవుతున్నాయి. ఒకటి, ఈనాడు ముస్లింలలో అత్యధికమంది ప్రాపంచిక వ్యామోహంలో పడి దైవధర్మానికి దూరమైపోయారు. వివాహం, శవసంస్కారం, పండుగలు వంటి కొన్ని విషయాల్లో తప్ప ఇతర వ్యవహారాల్లో ఇస్లాం ఆజ్ఞలు ఏమిటని ఆలోచించరు. ఇది ప్రపంచ పూజారుల సంగతి.

ఇక ధార్మికులు అనేబడేవారి విషయానికి వస్తే వారిని మూడు వర్గాలుగా విభజించవచ్చు. వాటిలో ఒక వర్గం ఖుర్‌ఆన్ అనువాదం చేయడాన్ని,



చదవడాన్ని తప్పుగా భావిస్తోంది. ఈవిధంగా ఆ వర్గం ఖుర్‌ఆన్ బోధనలకు దూరమైపోయింది. నమాజ్, ఉపవాసాలు, జకాత్, హజ్‌యాత్ర వంటి కొన్ని విధులు నిర్వహిస్తారు కాని, సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో దేవుడు ఆదేశించిన, నిషేధించిన విషయాల్ని గురించి ఈ వర్గం ముస్లింలు ఏమాత్రం పట్టించుకోరు.

రెండో వర్గం ముస్లింలు ఖుర్‌ఆన్ అనువాదానికి అనుకూలురైనప్పటికీ ఖుర్‌ఆన్ మీద ఫిఖ్హా విషయాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. అంటే ఖుర్‌ఆన్, హదీసుల్లోని ముఖ్యమయిన బోధనలు వదిలేసి, అంతగా ప్రాముఖ్యంలేని విషయాల పైనే వారు ఎల్లప్పుడూ దృష్టి సారిస్తారు. పోతే మూడో వర్గం ముస్లింలు ఖుర్‌ఆన్ అనువాదం చదవడమే గాకుండా, జీవిత సమస్తరంగాల్లో ఇస్లాం బోధనలకు ప్రాముఖ్యం కూడా ఇస్తారు. ఇది సంతోషకరమైన విషయమే. కాని ఇప్పుడు వీరిలో కూడా ప్రాపంచిక వ్యామోహం మొలకెత్తసాగింది.

ఈ వర్గాలన్నిటిలో ఓ సమిష్టి విషయం దాగివుంది. అది అనైక్యత, అంతర్విభేదాలు. ఈ అనైక్యతకు అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా తమ వర్గమే సన్మార్గంలో ఉందని, ఇతర వర్గాలు సన్మార్గంలో లేరన్న భావన గూడు కట్టుకోవడం ఒక కారణం. ఈ భావన నుండి పరస్పర దురభిమానం, దుష్ప్రచారాలు పుట్టుకొచ్చాయి. తత్ఫలితంగా వారిలో సమైక్యత సన్నగిల్లి ఇస్లాంవ్యతిరేక శక్తుల కుట్రలకు పావులుగా మారిపోతున్నారు. ఈ అనైక్యత, అంతర్విభేదాలు వ్యక్తుల్లో, వర్గాల్లోనే గాక జాతుల్లో, దేశాల్లో కూడా చోటు చేసుకున్నాయి. దాని పర్యవసానం ఈనాడు ముస్లిం సముదాయం చవి చూస్తోంది. అదేమిటో ఈ క్రింది హదీసు చూడండి:

హజ్రత్ సౌబాన్ (రజి) కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (స) హితబోధ చేస్తూ ఇలా ప్రవచించారు: “మిమ్మల్ని అంతమొందించడానికి త్వరలోనే (సత్యవ్యతిరేక) జాతులన్నీ ఏకమయ్యే కాలం రానున్నది. భోజనం చేసేవారు ఒకర్నొకరు పిలుచుకుంటూ కంచాల మీద ఎగబడినట్లు వారు మీమీద

దజ్జాల్ ఉపద్రవాల నుండి క్షేమంగా బయటపడినవారి తలలు నిమురుతారు. వారికి లభించే స్వర్గ భాగ్యాలను గురించి వారికి తెలియజేస్తారు.

ఇలా ఈసా ఇబ్నెమర్యం (అలైహి) ప్రజల యోగక్షేమాలు విచారిస్తుండగానే విశ్వప్రభువు నుండి ఆయనకు మరో ఉపద్రవం గురించి ఇలా దివ్యావిష్కృతి వస్తుంది. "నాఈ దాసులలో వారితో పోరాడేటంతటి శక్తిలేదు. కనుక నేను వీరిని ఇక్కడ్నుంచి తీసేయదలచుకున్నాను. కనుక నీవు నాఈ దాసుల్ని తీసుకొని తూర్‌కొండ పైకెళ్ళి రక్షణ కల్పించు." ఈ ఆజ్ఞ రాగానే ఈసా (అలై) ముస్లింలందర్నీ వెంటబెట్టుకొని తూర్ కొండకు చేరుకుంటారు.

## 5. యాజూజ్-మాజూజ్‌ల దాడులు

ఆ రెండవ ఉపద్రవమే యాజూజ్, మాజూజ్‌ల ఉపద్రవం. (రష్యా, ఉత్తర చైనా ప్రాంతాల నుంచి) యాజూజ్, మాజూజ్ అనే కొన్ని ఆటవిక జాతులు కూడా బయలుదేరి ప్రపంచంలో పెద్దఎత్తున అల్లకల్లోలం సృష్టిస్తాయి. అవి ఎల్లడెల్లడలా వినాశం, విధ్వంసాలు సృష్టిస్తూ స్వైరవిహారం చేస్తాయి. వాటిని ఎవరూ అడ్డుకోలేరు.

"ఆ రోజు మేము జనాన్ని (స్వేచ్ఛగా) వదలిపెడ్తాము. వారు (సముద్ర కెరటాల్లా) ఒకరిమీద ఒకరు పడిపోతారు." (ఖుర్‌ఆన్-18:99)

"మేము ఏఊరిని నాశనంచేసినా ఆ ఊరిప్రజలు తిరిగి కోలుకోవడం అనేదే జరగదు. చివరికి యాజూజ్, మాజూజ్ (జాతు)లను వదిలేయడం జరుగుతుంది. వారు ప్రతి గుట్టా, మిట్టా నుండి వెలువడి (ఇతరజాతులపై) విరుచుకుపడతారు." (21:95,96)

పూర్వం యాజూజ్ (తాతారీ), మాజూజ్ (మంగోలీ) జాతుల్ని నిరోధించడానికి జుల్ఖర్‌నైన్ కట్టించిన గోడ నల్లసముద్రానికి, కాస్పియన్ సముద్రానికి మధ్యఉన్న రష్యాభూభాగంలో ఉందని తెలుస్తోంది. ప్రళయానికి సమీప కాలంలో ఈసా (అలైహి) పునరాగమనం తర్వాత ఈ ఆటవిక జాతులు దాన్ని ఛేదించి ప్రపంచంలో వినాశం, విధ్వంసాలు సృష్టిస్తాయి.



యాజూజ్-మాజూజ్ జాతుల ప్రజలు కోట్ల సంఖ్యలో ఉంటారు. వారిలో ఒక సైనికపటాలం ముందుకు సాగుతూ తబ్రియా అనే చెరువు దగ్గర ఆగి అందులోని నీరంతా తాగేస్తుంది. దాని వెనుక వచ్చే మరొక పటాలం సైనికులు నీరులేని ఆ చెరువును చూసి "ఇందులో లోగడ తప్పక నీరు ఉండివుంటుంది" అని చెప్పుకుంటారు.

ఆ తరువాత యాజూజ్, మాజూజ్ సైనికులు బైతుల్ మఖ్దిస్‌లోని ఖమర్ కొండ దగ్గరకు చేరుకుంటారు. అక్కడ విడిది చేసి "మనం భూవాసులను చంపేశాం. ఇప్పుడిక ఆకాశవాసులను చంపేద్దాం" అని చెప్పుకుంటారు. ఈ నిర్ణయం తీసుకోగానే అందరూ ధనస్సులు ఎక్కుపెట్టి ఆకాశం వైపుకు బాణాలు వదులుతారు. అప్పుడు దేవుడు వారి బాణాలను రక్తంలో ముంచి వెనక్కి పంపుతాడు. రక్తసిక్తమయి తిరిగొచ్చిన తమ బాణాలు చూసి వారు మురిసిపోతూ, తాము భూమిపైనే గాకుండా ఆకాశంలో కూడా విజయం సాధించగలిగామని భావిస్తారు.

ఈవిధంగా వారు గుట్టలు, మిట్టలు దాటుతూ ఉరుకులు, పరుగులు పెడ్తూ, సర్వత్రా విధ్వంసం సృష్టిస్తూ ముందుకు సాగుతారు. ముస్లింలు వారి దౌర్జన్య ధాటికి నిలువలేక గగ్గోలు పెడతారు. ఈసా (అలైహి) సైతం వారి ముందు నిలువలేక దైవాజ్ఞతో ముస్లింలను వెంటబెట్టుకొని ఇంతకు ముందే తూర్‌పర్వతం ఎక్కి రక్షణ పొందుతారు.

### శత్రుసంహారం-శుభాలపర్వం:

వారిలా కొండపై ఎన్నాళ్ళు ఉండవలసి వస్తుందోగాని ఆకలి, భయాందోళనలతో సతమతమౌతారు. ఈసా(అలై) యాజూజ్, మాజూజ్‌ల వినాశం కోసం దైవాన్ని ప్రార్థిస్తారు. దాంతో ఆ జాతులు దైవాగ్రహానికి గురై, దేహాలలో పురుగులు పడి గుట్టలుగుట్టలుగా పడిచస్తారు.

యాజూజ్, మాజూజ్‌ల పీడా విరగడయిపోయిన తరువాత హజ్రత్ ఈసా (అలైహి), ఆయన అనుచరులు కొండ దిగి క్రిందికి వస్తారు. అయితే నేల మీద యాజూజ్, మాజూజ్‌ల శవాలు కుళ్ళిపోయి దుర్వాసన నలు

సంవత్సరాలు జీవించినట్లు ఉల్లేఖనాలు కూడా ధృవపరుస్తున్నాయి. (మౌలానా అహ్మద్ సయీద్ గారి "మౌత్‌కా ఝట్కా" గ్రంథం చూడండి.)

పై హదీసుల్ని బట్టి సృష్టిప్రారంభంలోని మానవులు దీర్ఘాయుష్కులని, దీర్ఘకాయులని స్పష్టంగా తెలుస్తోంది. అదేవిధంగా ఇతర జీవరాసులు, వృక్ష జాతులు వగైరా కూడా ఉండవచ్చునేమో! వాస్తవం దేవునికే తెలియాలి. ఆనాటి నుంచి మానవుని ఎత్తు, వయస్సు క్రమంగా తగ్గిపోతూ నేడు సగటున అరడుగులకు, తొంభయి, వంద సంవత్సరాలకు దిగిపోయాయి.

## విషవాయువులు, విద్వేషాలు:

సైన్సు, సాంకేతిక విజ్ఞానాలు అతివేగంగా పెరుగుతున్న నేటికాలంలో అంతేవేగంతో ప్రపంచ పరిస్థితులు కూడా మారుతున్నాయి. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంవల్ల మానవుడు అధికోత్పత్తిని సాధించగల్గుతున్నాడుగాని, వాటి ద్వారా పరోక్షంగా వస్తున్న దుష్ఫలితాల నుండి బయట పడలేకపోతున్నాడు. అలాగే వ్యాధుల చికిత్స కోసం వాడే ఆధునిక మందులు కూడా మనిషికి ఎన్నో సైడ్‌ఎఫెక్ట్ తెచ్చిపెట్టి మరిన్ని రోగాలు రావడానికి కారణభూతమవుతున్నాయి.

పోతే భూమికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్‌పొరకు ఎయిర్‌కండిషన్లు, రిఫ్రిజేటర్లు తదితర వస్తువులు ఎంతో హాని కలగజేస్తున్నాయని శాస్త్రవేత్తలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మరోవైపు ఫ్యాక్టరీలు, మోటారువాహనాలు, రసాయనిక ఆయుధాల నుండి వెలువడుతున్న రకరకాల విషవాయువులు పర్యావరణ పరిస్థితులను అతివేగంగా మార్చివేస్తున్నాయి. ఇవన్నీ మానవుని ఆయుష్షు తగ్గిపోవడానికి కారణమవుతున్నాయని చెప్పవచ్చు.

వేరొకవైపు మనుషుల్లోని స్వార్థం, అవినీతి, బాధ్యతారాహిత్యాలు కూడా అనేక కష్టనష్టాలు తెచ్చిపెడ్తున్నాయి. మానవుడు నైతికంగా నానాటికి దిగజారి పోతున్నాడు. మానవత్వం అడుగంటి పోతోంది. మతాల పేరిట, ప్రాంతాల పేరిట, భాష పేరిట కూడా మానవుల మధ్య ద్వేషం, దురభిమానాలు



అధికమవుతున్నాయి. మానవుల నైతికపతనం కూడా భౌగోళిక స్థితి గతుల మార్పుకు కారణమవుతుంది. భౌగోళిక స్థితిగతులుతో పాటు విశ్వాంతరాళం లో కూడా అతివేగంగా మార్పులు సంభవిస్తున్నాయి.

ఇవన్నీ విశ్వవినాశాన్ని సూచిస్తున్నట్లు గోచరిస్తున్నాయి. విశ్వవినాశం గురించి 1400 సంవత్సరాల క్రితం అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లం) చెప్పిన ఈ భవిష్యత్ వాణి కూడా గమనార్హమైనది:

"ఈ ప్రపంచం అంతిమ దశకు చేరుకొని క్రింద పడిపోనున్న వస్త్రంలా ఒక్కపోగు మీద వ్రేలాడుతోంది." (హదీసు)

పైనుంచి జారిపోయి ఒకే ఒకే నూలుపోగు మీద వ్రేలాడుతున్న వస్త్రం ఏ క్షణాన్నయినా క్రింద పడిపోవచ్చు. అలాగే ఈవిశ్వం పతనపుటంచులకు చేరుకొని సర్వనాశనం కావడానికి ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఆ తరువాత సంభవించేది ప్రళయమే.

## యుగాంతం కాదు, విశ్వవినాశం:

2012 సంవత్సరం లో ప్రళయం వచ్చి ప్రపంచం సర్వనాశనమవుతుందని ముస్లిమేతర జోతిష్కులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పత్రికలు, రేడియోలు, టీవీలు విశేషంగా ప్రచారం చేశాయి. పైగా ఈ ప్రచార-ప్రసార సాధనాలు గ్రాఫిక్‌వర్క్స్‌తో పర్యావరణ మార్పులు, ఖగోళశాస్త్ర పరిశోధన లతో కూడిన సైన్సు విషయాలు జోడించి మరీ ఆ విషయాన్ని ఎంతో భయానకంగా చిత్రించి చూపెట్టాయి.

కాని సైంటిస్టులు 2012 లో ప్రళయం వచ్చి ప్రపంచం సర్వ నాశనమవు తుందన్న విషయాన్ని త్రోసిపుచ్చుతున్నారు. ఇస్లాం ప్రకారం విశ్వవినాశం కోసం యుగాంతం అనే ప్రసక్తేలేదు. మానవుడు భూలోకంలో ఆవిర్భవించి నప్పటి నుంచి విశ్వవినాశానికి సంబంధించిన ప్రళయం ఏదీ ఇంతవరకు రాలేదు. విశ్వవినాశం ఒకే సారి సంభవిస్తుంది. అదే ప్రళయం. ఆ తరువాత పరలోక జీవితం, మానవుల పునరుజ్జీవనం ప్రారంభమవుతాయి.

